# కు.రా.రా. -డైరెక్టర్ ఆఫ్ ది డైలీ సీరియల్స్

- బి.గీతిక

ప్రఖ్యాత సీరియల్ రచయిత కం డైరక్టర్ కుప్పిగంతుల రామరాజు ఉరఫ్ కె.ఆర్.ఆర్.గారి రెండంతస్తుల రంగుల మేడ అది. ఇల్లంతా జన సందోహంగా ఉంది. అంతలేసి జనాలున్నా అంతటా నిశ్శబ్దత ఆవరించి ఉంది. కార్లలోనూ, బళ్లమీద, జీపుల్లోనూ, నడిచి కూడా చాలామంది వస్తున్నారు, వెళ్తున్నారు.

లోపల హాల్లో నేలమీద డైరెక్టర్‌గారి శరీరం పడుకోబెట్టి ఉంది. ప్రక్కనే సీరియల్(స్) నటి కం డైరెక్టర్‌గారి భార్య సక్కుబాయి, ఆయన కూతురు, కొడుకు శోక సముద్రంలో మునిగి భారీ డైలాగుల్ని వంతులు వంతులుగా వల్లె వేస్తున్నారు.

"ఏవండీ! మనం అందర్లాకాదు, మన ప్రేమ శాశ్వతం, అమరం, అజరామరం అన్నారే. మరి మన ప్రేమని అశాశ్వతం చేసి అప్పుడే వెళ్లిపోయారేమండీ! మూడుముళ్లకంటే గట్టిది మన బంధం అని నాలుగో ముడి కూడా వేసారే. ఆ నాలుగో ముడి కూడా తెంచుకుని వెళ్లిపోయారా? నేనేం పాపం చేసానండీ...నన్నిలా నట్టేట ముంచి వెళ్లిపోయారు" అని ఏడుస్తున్న సక్కుబాయి అలవాట్లో పొరపాటులా గ్లిజరిన్ కోసం చుట్టూ చూసింది.

"డాడీ! మేమేం అన్యాయం చేసామని మా జీవితాల్ని మొగ్గలోనే తుంచి వెళ్లిపోయారు. ఇది మీకు ధర్మమా? నువ్వు తప్ప మాకింక ఎవరున్నారు? రేపట్నుంచీ మేమెవర్ని డాడీ అని పిలవాలి డాడీ?" అంటూ పిల్లలు రోదిస్తుంటే వచ్చిన వాళ్లకూ కళ్లవెంట నీళ్లు జలజలా రాలాయి.

కొందరు విచారంగా 'అయ్యో పాపం...' అంటుంటే మరికొందరు 'ఎంత ఘోరం జరిగిపోయింది. ఇక నుంచీ ఆయన సీరియల్స్ చూడడం కుదరదా?' అనుకుంటూ మథన పడిపోతున్నారు. చాలామంది మాత్రం మనసుల్లో 'పోయాడు జిడ్డు వెధవ' అనుకుని సంబరపడుతున్నారు.

ఎవరి ఆలోచనల్లో వారు... ఎవరి హడావుడిలో వారు!

★★★

పైకెగిరిపోతున్న కుప్పిగంతుల రామరాజు అందరి అంతర్మథనాల్ని విని 'దేవుడంతటివాడే అందరిచేతా మంచి అనిపించుకోలేదు. ఇక మనం ఎంతటోళ్లం' అనుకుంటూ యమభటుల వెంట పయనం సాగించాడు.

అందంగా డెకరేట్ చేయబడిన యమగిరి చూసి ఆశ్చర్యచకితుడై ఆనందించాడు కుప్పిగంతుల రామరాజు. అతనిలోని డైరెక్టరు బుర్ర మేల్కొంది. నరకం ఇంత బాగుంటుందనుకోలేదు. సెట్టింగ్ చాలా బాగుంది. ఇలాంటి సెట్టింగ్‌లో ఓ టేక్ తీయలేకపోయానే అనుకున్నాడు మనసులో.

లోపలకు వెళ్లగానే ఎసి గదిలోకి వచ్చినంత చల్లగా ఉందా గది. డైరెక్టర్ కుప్పిగంతుల తబ్బిబ్బు అయిపోయాడు. హాయిగా గట్టిగా ఊపిరి పీల్చుకుని చుట్టూ చూసాడు.

ఆడోళ్ళు, మగోళ్లు విచక్షణ లేకుండా నేలమీద వేసుకున్న జంపఖానా మీద గాఢనిద్రలో ఉన్నారు. ఆడామగా పెద్దా చిన్నా పిల్లాపీచు అందరూ గురకలు పెడుతూ, కలవరిస్తూ, దొర్లుతూ నానారకాల విన్యాసాలు చేస్తూ నిద్రపోతున్నారు.

ఒక్కసారిగా డంగైపోయాడు కుప్పిగంతుల రామరాజు.

"ఇదేమిటి?" ఆశ్చర్యంగా యమభటులవైపు చూసాడు.

ఇంకెక్కడి యమభటులు? తమ డ్యూటీ అవగానే మాయమైపోయారు.

'యమలోకమంటే శిక్షలు, నూనెలో వేసి కాల్చడాలు ఉంటాయని విన్నాడు తను. మొన్నామధ్య ఓ సీనియర్ డైరెక్టర్ కూడా తన సినిమాలో అలాగే చూపించాడు. మరేంటిక్కడ? ఎవరినైనా నిద్రలేపి అడగాలి అనుకుంటూ ప్రక్కనున్న ఒకతన్ని తట్టి లేపబోయాడు. క్షణం గడిచిందోలేదో నాలుగడుగుల దూరంలో పడ్డాడు రామరాజు. ఏమైందో అర్థం కాలేదతనికి. స్వాధీనం తప్పి వంకర్లు తిరిగిన కాళ్లూ చేతుల్ని ఆధీనంలోకి తెచ్చుకుంటూ తానూ వాళ్ల పక్కకి చేరాడు.

గూబ గుయ్యిమనీ, చెంప ఛెళ్ళుమనీ, పళ్ళు జివ్వుమనీ... ఇలా అన్నీ ఒకేసారి అనిపిస్తుండడంతో మరొకళ్లని నిద్ర లేపడానికి సాహసించలేకపోయాడు. ఎంతైనా డైరెక్టర్ కదా!

'హాయిగా పడుకునేదానికి అనవసర గోలంతా నాకెందుకు?' అనుకుంటూ కళ్ళు మూసుకున్నాడు డైరెక్టర్ కుప్పిగంతుల.

★★★

అరుపులు, గోలలకి ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు డైరెక్టర్ కుప్పిగంతుల. అందరూ నిద్ర లేచారు. యమ తొక్కిసలాటగా ఉంది. అప్పుడే పెద్ద ఫెద్ద చప్పుళ్ళు వినిపించాయి. తరువాత అర్థమయింది డైరెక్టర్‌గారికి అవి యమధర్మరాజు స్వాగత సన్నాహాలని.

స్మార్ట్ హీరోలా వున్న యమధర్మరాజుగారు తన రివాల్వింగ్ ఛైర్‌లో విలాసంగా కూర్చుని "ఈరోజు ఎవరెవరు వచ్చారు?" అని అడిగాడు.

ఆయన వెనుకనున్న భటులు ఆ రోజు కొత్తగా నరకానికి వచ్చిన వారినందరినీ ఓ ప్రక్కకు తీసుకు వచ్చి నిలబెట్టారు.

ఎవరెవరు ఏ నేరం చేసారో వివరించిన మీదట ఒక్కొక్కరికీ ఒక్కో పేరు చెప్పి అక్కడకు తీసుకెళ్లమన్నారు యమధర్మరాజు.

డైరెక్టర్ కుప్పిగంతుల రామరాజు చెత్త సీరియల్స్‌ను తియ్యడమే కాక వాటిని సంవత్సరాల తరబడి సాగదీసి ఆ టెన్షన్‌తో చాలామందికి వచ్చిన హార్ట్ ఎటాక్‌లకు కారణమైనందున అతనికి నరకంలో తీసిన సీరియల్స్‌ని చూసే శిక్ష విధించారు గౌరవనీయ యమ చక్రవర్తి.

★★★

డైరెక్టర్‌గారిని నాటక శిక్ష అన్న బోర్డు ఉన్న గది దగ్గరకు తెచ్చి లోపలకు తోసి వెళ్లిపోయారు యమభటులు.

కుప్పిగంతుల రామరాజుకి భలే సంతోషంగా ఉంది. ఎంత భాగ్యం? నరకంలో కూడా తన ఫేవరేట్ సీరియల్స్ చూసే అదృష్టం.. ఇది నరకం కాదు, స్వర్గం అని సంబరపడుతూ ఎదురుగా వున్న వెండి తెరలాంటి 70 యం.యం తెరవంక చూసాడు.

అప్పుడే తెర పైకి లేచింది. చుట్టూ పరికించి గదిలో తనుకాక ఇంకా ఉన్నారు అనుకుంటూ నేల మీదే కూర్చుని తెరమీద దృష్టి నిలిపాడు.

అతనిలోని డైరెక్టర్ బుర్ర మళ్లీ మేల్కొంది.

పేర్లు పడ్డాయి. సీరియల్ పేరు 'పెళ్లి మీద

పెళ్లి'. ఎపిసోడ్ నెంబర్ ఎలా చదవాలో అర్థం కాకుండా ఆరేడు అంకెల్లో ఉంది.

సీరియల్‌లోని అందరూ భూలోకంలో ఇంత కుక్రితమే చనిపోయిన నాటకాలవాళ్లే. మొదటి సీను భార్యాభర్తలమీద.

వాళ్లిద్దరూ భూలోకంలో పేరు మోసిన నటీనటులే. సగం నుంచి చూడడంవల్ల స్టోరీ అర్థం కాక భయపడుతూనే పక్కనున్న అతన్ని తట్టి అడిగాడు "జరిగిన కథేంటి?'' అని.


మొత్తం కథని మూడుముక్కల్లో చెప్పాడతను. ఆ భర్తకు అంతకుముందు చాలా చాలా లెక్కలేనన్ని పెళ్లిళ్లయ్యాయట. అవన్నీ పెటాకులుగా ఎలా అవుతున్నాయో...అదే సీరియల్ స్టోరీ అట.

భూలోక సినిమాల్లో హీరోగా గంభీరమైన పాత్రలు చేసిన ఆ హీరో జాలిగా ఏడుస్తూ ఇంటెడు చాకిరీ చేసి వచ్చి గుప్పెడు మెతుకులు పెట్టమని భార్యని దీనంగా అడుగుతున్నాడు.

ట్విస్ట్ బాగుంది. చాలా డిఫరెంట్‌గా ఉంది. దీన్నుంచి మనం చాలా నేర్చుకోవాలి అనుకుంటూ బ్రహ్మానందంగా సీరియల్ చూడసాగాడు. దేవతలాంటి పాత్రల్ని, ఆడవాళ్లల్లోని సౌమ్యతనీ భూలోకపు సినిమాల్లో కడు మనోహరంగా పలికించిన ఆ హీరోయిన్ చికాకుగా మొహం పెట్టి కోపంగా "ఎద్దులా ఉన్నావు. కాస్త పనిచేసావో లేదో అప్పుడే ఆకలా, పనిచేయకపోయినా తిండికి లోటులేదు'' అంటూ భర్త అని కూడా చూడకుండా నోటికొచ్చిన తిట్లన్నీ తిడుతోంది.

అలా ఆపకుండా తిడుతుంటే అందమైన ఆమె ముఖం అందవిహీనంగా, వికారంగా తోచింది డైరెక్టర్‌గారికి. అసలే పెద్ద కళ్లని ఇంకా పెద్దవి చేసి భర్త వంక గుడ్లురిమి చూస్తున్న ఆ భార్యని చూసి





కొంచెం అసంతృప్తిగా ఫీలయ్యాడు కుప్పిగంతుల. 'అసలైన టాలెంట్‌ని బయటకు తియ్యడం తెలీలేదు' అనుకున్నాడు మనసులో.

నెక్స్ట్ సీన్‌లో సైడ్ హీరోయిగా వేసిన అమ్మాయి గున్న ఏనుగులాంటి అబ్బాయితో డ్యూయెట్ పాడుతోంది.

వీళ్లిద్దరు ఎవరో, కథలోకి సడెన్‌గా ఎందుకు ఎంటరయ్యారో, పాట పాడడానికి కారణమేమిటో తెలీక జుట్టు పీక్కున్నాడు.

పాట అయిపోగానే సీరియల్ అయిపోయింది. మిగతాది మళ్లీ రేపు ఇదే సమయానికి అని చెప్తూ తరువాత సీరియల్ మొదలైంది. 'మరణానికి మరో మెట్టు'. సీరియల్ పేరులోనే స్టోరీ కొంత అర్థమయింది రామరాజుకి. ఎన్నిరకాలుగా చావొచ్చో రకరకాలుగా వివరించే సీరియల్ అది. నరకంలో చావేంటి

అనుకున్నాడు.


తరువాతి సీరియల్ 'మోసపోయిన ప్రియురాళ్ళు'లో కథేమైనా బావుం టుందేమోనని ఆసక్తిగా చూడబోయాడు. అతని ఆసక్తి ఎంతోసేపు నిలువ లేదు. పిచ్చి చూపులు చూస్తూ ఏ సీన్‌ని ఎక్కడ అతుకు వేసుకోవాలో తెలీక అయోమయంలో పడిపోయాడు. చివరికి అతనికి ఒక విషయం బాగా అర్థమ యింది. సీరియల్స్ మంచివో కాదో చూడాలంటే అన్ని సీరియల్సూ చూడన వసరంలేదు. ఒక్కటి చూస్తే చాలు' అని. వాటిని చూడలేక కళ్ళు మూసుకో బోయాడు రామరాజు. అంతే... తపీమని మొట్టికాయ పడింది నెత్తిమీద. బిత్తర పోయి మాటరాక చూస్తుంటే ప్రక్కనున్నవాడు చెప్పాడు అసలు ఉద్దేశ్యం 'సీరి యల్స్ చూడకుండా వేసే ఏ ఎత్తులూ చెల్లవు. చచ్చేవరకూ కళ్లార్పకుండా వీటిని చూడాల్సిందే' అని.

అలా ఆ రాత్రంతా మొట్టికాయలు తింటూ నిద్ర ఆపుకోలేక జోగుతూ కూడా సీరియల్స్ ఆసాంతం చూసాడు పాపం కుప్పిగంతుల.



## అందాల విందు

చూడగానే ఆకట్టుకునే రూపాన్ని స్వంతం చేసుకున్న నా ఆటో గ్రాఫ్..ఫేం గోపిక ఇప్పుడు 'వీధి'తో జనాన్ని అలరించనుంది. తన అందంతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించడానికి తనవంతు ప్రయత్నం చేస్తోంది. దీనికి తగ్గట్టుగా పెద్ద బ్యానర్ ఉన్న ఈ చిత్రం ముందు ముందు తనకు రాబోయే అవకాశాలకి మంచి వేదిక అవుతుందని ఆమె భావిస్తోంది.




ఉదయం జంపఖానా మీద నిద్రనే విశ్రాంతి. అలసిపోయిన బుర్రతో నిస్రా ణగా నిద్రపోయాడు. రాత్రంతా సీరియల్స్‌తో, పగలంతా నిద్రతో గడిచిపోతు న్నాయి రోజులు. మొదటిరోజు తాను చూసినప్పుడు అందరూ ఎందుకలా పిచ్చిపిచ్చిగా కలవరిస్తూ స్పృహలేకుండా ఎందుకలా నిద్రపోయారో ఇప్పుడ ర్థమయింది రామరాజుకి. నాలుగురోజులకే పిచ్చెక్కిన కుక్కలా అయిపో యాడు డైరెక్టర్ కుప్పిగంతుల.

***

"నీకు నరకంలో శిక్ష అయిపోయింది. స్వర్గానికి రా" అంటూ దేవతలు ఇద్ద రొచ్చి తీసుకెళుతుంటే ఆనందంతో గంతులేసాడు కుప్పిగంతుల.

***

స్వర్గంలోకి అడుగుపెడుతూనే దిమ్మెరపోయి దిష్టిబొమ్మ అయిపోయాడు. 'ఇంతటి పొకులమీద పొకుల్ని డైరెక్టర్ అయిన తనే తట్టుకోలేకపోతే ప్రజలెలా తట్టుకుంటారు?' అనుకుంటూ అక్కడి పరిసరాల్ని గమనించసాగాడు.

అందరూ మోడరన్ డ్రెస్సుల్లో ఉండి బ్రేక్ డాన్స్, డిస్కో, రాకెన్‌రోల్... ఇలా అన్నీ కలగలిపి వేసేస్తున్నారు.

తన సీరియల్స్ కొందరికి వినోదాన్ని, సంతోషాన్ని కలిగించినందుకు తనకి స్వర్గప్రాప్తి లభించిందంటూ తననీ వాళ్లల్లోకి ఆహ్వానించారు వాళ్ళు.

పెద్దగా వినిపిస్తున్న ఆ మ్యూజిక్‌కి డాన్స్ వేయకుండా ఉండలేకపోతున్నా అనుకుంటూ తానూ వాళ్లతోపాటు కుప్పిగంతులేయసాగాడు డైరెక్టర్ కుప్పిగం తుల. సమయం గడుస్తోంది. 'ఇలా ఎంతసేపు? ఎవరూ ఆపరేం' అనుకుంటూ ధైర్యం చేసి పక్కనున్న అమ్మాయో అబ్బాయో అర్థంకాని శాల్తీని అడిగాడు.

"రెస్టేం ఉండదు. ఇలా డాన్స్ చేయాల్సిందే. అలసిపోతే ఆ అమృతం ఓ గ్లాసెడు తాగి రండి. ఎంజాయ్..." అనేసి మళ్లీ కాళ్లూ చేతులూపుతూ పూనకం గణచారిలా చిందులేయసాగిందా శాల్తీ.

'ఎంజాయ్ ఏంటి? ఛీ...ఢాన్స్ చూడ్డం ఎంజాయ్‌గానీ ఇదేం రోగం. చచ్చేలా ఎంతసేపు?' అని గుడ్లు తేలేస్తూ అమృతం అంటూ గ్లాసులో పోస్తున్న మందును గ్లాసుడు పట్టించి వచ్చి నుంచున్నాడు.

ఆసరికే పక్కనున్నవాళ్ళు డాన్స్ చేయమంటూ అతన్ని బొమ్మలా అటూ ఇటూ లాగసాగారు. దీనికంటే ఆ డాన్స్ చేయడమే నయం అనుకుని మళ్లీ కాళ్లాడినట్లు గెంతసాగాడు. డిఫరెంట్‌గా తామందరూ డాన్స్ చేస్తుంటే రంభ తదితరులు ఎంజాయ్ చేస్తూ చూడడం డిఫరెంట్ అన్న పదంమీదే విరక్తి కలి గింది డైరెక్టర్‌కి. రెండురోజులు గడిచాయి.

'స్వర్గంలోకి వెళ్తున్నానని సంబరపడి గంతులేసాను. ఆ గంతులే శాశ్వతమ య్యేలా ఉన్నాయి. ఇంతకన్నా నరకమే బాగుంది. పగలంతా రెస్టుంటుంది. ఇదేం స్వర్గం. నా మొహంలా ఉంది' అనుకుంటూ పులిసిన ఒళ్ళుతో తూలు తూనే స్టెప్పులేయసాగాడు కు.రా.రా.

ఇంకో రెండురోజులకి ఒళ్లంతా బరువెక్కి తల తిరుగుతూ పిచ్చెక్కిందేమో అనిపించింది రామరాజుకి. పిచ్చెక్కినా బాగుండును.

"చచ్చిపోవాలని ఉంది...నాకు చచ్చిపోవాలని ఉంది"

***

తల గిర్రున తిరిగి నక్షత్రాలు కన్పించినట్టుగా తల విదిలించి చూసాడు డైరెక్టర్ కుప్పిగంతుల రామరాజు. తాను తన గదిలో భార్యతో మంచంమీద ఉన్నాడు. చచ్చిపోవాలని ఉందంటూ గట్టి గట్టిగా కలవరిస్తున్న భర్త కేకలు ఆప కపోతే రెండో దవడ మీద ఇంకో దెబ్బ వేద్దామని చెయ్యెత్తి అతని ముఖంలోకి చూడసాగింది సతీ సక్కుబాయి.

★